జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం 10-6-2024
పేజీలు :8





# జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి జూన్ 9 ప్రజా జ్యోతి :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గ్రూప్ -1 పరీక్ష నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసి కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వేస్ట్ హై స్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కళాశాలలను కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా సెంటర్ లో హాజరైన అభ్యర్థుల బయో మెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకొని, అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షా రాసే విధంగా, సమయం తెలిసే విధంగా ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షకు మొత్తం 18,403 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 13,855 మంది విద్యార్థులు హాజరు కాగా, 75.28 శాతం హాజరు నమోదు అయినట్లు, మిగిలిన 4,548 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో హైదరాబాదు నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జెఎన్టి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ దుర్గా రావు, ప్రవీణ్ కుమార్, విజయ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజ్ కుమార్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్ ను అందించారు.





# మోడల్ మున్సిపాలిటీగా మధిర

- మధిర ఉజ్వల భవిష్యత్తు మనందరి బాధ్యత
- 128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు
- మధిర మున్సిపాలిటీ సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మధిర జూన్ 9 ప్రజా జ్యోతి :** మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో ఓ మోడల్ గా తీర్చిదిద్దేందుకు అధికారులు, స్థానిక నేతలు సమిష్టిగా కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ అధికారులు, పాలకవర్గం, అఖిలపక్ష నేతలతో కలిసి మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రస్తుతం ఉన్న సమస్యల పై డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారు మధిర అభివృద్ధిని చూసేందుకు వచ్చేలా అంతా కృషి చేయాలని కోరారు. మధిర పట్టణానికి ఉజ్వల భవిష్యత్తు ఉంది అది మనందరి బాధ్యత, అభివృద్ధిని భారంగా భావించే వారిని వదిలించుకునేందుకు సిద్ధంగా ఉండాలని సున్నితంగా హెచ్చరించారు. కోడు ముగిసిన వెంటనే ఒక్కరోజు కూడా వృధా కాకూడదనే ఉద్దేశంతో మధిర పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాలన అభివృద్ధి రెండిటిని గాటిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, మధిరకు పెద్ద ఎత్తున నిధులు వస్తాయి అన్న ఆశతో ప్రజలు ఉన్నారు.. కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు గాను రూ.128 కోట్లు కేటాయిస్తూ ఇప్పటికే జీవో విడుదలైన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, శానిటేషన్, తాగునీరు, విద్యుత్తు ఇలా ఏ విషంలోనైనా మధిర పట్టణం లో ఇబ్బంది ఉండదు అన్న భరోసా కల్పించాలి అన్నారు. అధికారుల పని తీరుపై ప్రతినెల సమీక్ష చేస్తాం నిర్లక్ష్యంగా ఉంటే వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మున్సిపాలిటీ లో వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు బయో మెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని మధిర పట్టణ అభివృద్ధికి పలు సూచనలు చేశారు.

## నిండా ముంచేస్తున్న 'చిట్' వ్యాపారులు

-మోసపోతున్న సభ్యులు

-కోర్టు నుంచి తెచ్చుకుంటున్న ఐపీ

-నిస్సహాయ స్థితిలో బాధితులు

-బయటికి చెప్పలేని పరిస్థితి

ఫిర్యాదులు చెద్దామంటే అంతా అనధికారమే

6 లో

# శ్రీ కాంత్ ను పరామర్శించిన విశ్వహిందూ పరిషత్ జిల్లా బృందం.

**౨ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత.**

**కారేపల్లి, జూన్ 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రం లోని విశ్వహిందూ పరిషత్ సభ్యురాలు కొమ్ము లలిత ఉపేందర్ దంపతుల కుమారుడు కొమ్ము శ్రీకాంత్ కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడి కాలు విరిగింది . ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి సత్యం జీ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ తో పాటు జిల్లా బృందం అందరూ ఆదివారం లలిత ఇంటికి వచ్చి, శ్రీకాంత్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు యాక్సిడెంట్ సంఘటన ఎలా జరిగింది అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారి కుటుంబానికి ఖమ్మం జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు



బోనాల రామకృష్ణ 25 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు జంగా వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలి

**చింతకాని జూన్ 9( ప్రజా జ్యోతి) :** మండల పరిధిలో 26 గ్రామ పంచాయతీలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఏరియా కార్యదర్శి కే శ్రీనివాసులు డిమాండ్ చేశారు ఆదివారం మండల పరిధిలో నాగులవంచ గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూజూన్ 16 ఆదివారం ఐ ఎఫ్ టి యు ఖమ్మం ఏరియా 5 వా మహాసభను జయప్రదం చేయండి. గత మూడు సంవత్సరాల్లో వేసిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్యక్రమాన్ని రూపొందించుకోవడానికి ఈ మహాసభలు జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు ఈ సభలకు గ్రామపంచాయతీ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను డ్రైనేజీని శుభ్రపరుస్తూ రాష్ట్రంని ఆదర్శ రాష్ట్రంగా గుర్తింపు తెచ్చినటువంటి కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరి తగదని వారికి గత 5 నెలలు నుండి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే రిలీజ్ చేసి వారికి ఇవ్వాలని లేనియడల రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్స్ ను ఐక్యపరిచి ఆందోళన నిర్వహిస్తుమని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో వర్షాకాలం సీజన్లో పారిశుద్ధ్యం లోపించకుండా గ్రామాలను శుభ్రపరుస్తూ కృషి చేస్తున్నటువంటి కార్మికుల పట్ల నిర్లక్ష్య వహించడం సరైంది కాదని ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రివర్యులు స్పందించి గ్రామపంచాయతీ వర్కర్స్ కు పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మండల నాయకులు అమర్లపూడి అప్పారావు ఆడపు కోటేశ్వరరావు, ప్రభాకరు, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్,బాష ,జయ, పద్మ తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ పైపులు పగిలి వృధాగా పోతున్న నీరు

**నాణ్యత లేని పైపులతో మిషన్ భగీరథ కు తూట్లు**

**గుక్కెడ నీటి కోసం అల్లాడుతున్న జనం**

**పట్టించుకోని అధికారులు**

**బోనకల్, జూన్ 09, ప్రజా జ్యోతి:** గుత్తేదారు డ్రైనేజీ కాలువ నిర్మాణం లో కల్వర్ట్ క్రింద పైపులు పగిలి నీరు వృధాగా పోవటం ప్రజలకు శాపంగా మారింది,నాణ్యత లేని పైపులతో తరచూ పైపులు పగిలిపోవటం వలన నీటి కష్టాలు తప్పటం లేదు గుక్కెడ నీటి కోసం జనాలు అల్లాడుతున్నారు.మిషన్ భగీరథ పైప్లైన్ లకు లీకేజీలు ఏర్పడి రోజుల తరబడి త్రాగునీరు రాకున్నా అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారు.మండలం లోని కలకోట ఎస్సి కాలనీ లో తెలుగు బాప్టిస్ట్ చర్చి దగ్గర డ్రైనేజీ కాలువ గుత్తేదారు నిర్లక్ష్యం వలన డ్రైనేజీ కాలువ నిర్మాణం సమయంలో పైపులు ప్రొక్లైన్ పగులగొట్టగా రిపేర్ చేయకుండా కాలువ వదిలి వేయటం వలన కొన్నాళ్ళుగా నీరు వృధాగా పోతుంది నీటి వృధా ద్వారా ప్రజలకు నీరు సరిగా రావట్లేదని స్థానికులు మండిపడుతున్నారు,అసలే వేసవికాలం కావడంతో ఓ పక్క విపరీతమైన ఎండలు మరోపక్క త్రాగునీటి కటకలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడితే తమ కష్టాలు తీరిపోతాయి అనుకున్న ప్రజల ఆశలు అడియాసలు అవుతున్నాయని ఇంకో వైపు గ్రామాలల్లో కరెంట్ సరఫరాలో అంతరాలు ఏర్పడటం వల్ల ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని గ్రామ పంచాయితీల్లో ఎల్ టి లైన్ ల క్రింద చెట్లు తొలగించక పోవటం వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ప్రత్యేక అధికారుల పాలన నేతిబీరకాయలో నెయ్యి లా ఉందని చాలామంది సెక్రటరీ లు స్థానికంగా నివశించక పోవడం వల్ల గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు,మండలం లోని పలు గ్రామాలకు మిషన్ భగీరథ పైపులు లీకేజీ కారణంగా తరచుగా మంచి నీరు రావటం లేదన్న విషయం పాఠకులకు విదితమే దీనికి సంబంధించి పలుచోట్లా



పైపులు పగిలి పోవటం,లీకేజీల్ని ఎల్ అండ్ టి కంపెనీ సాంకేతిక సిబ్బంది ఎప్పటి కప్పుడు మరమ్మతులు చేస్తున్నారు,అయినప్పటికీ నాణ్యతలేని నీటి పైపులు వాడటం వల్లే పదేపదే లీకేజీలు పలుచోట్ల జరుగుతున్నాయని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. అధికారులు స్పందించి పగిలిన పైపులను మరమ్మత్ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



**కారేపల్లి, జూన్ 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రం కరేపల్లిలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003-04 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా నాటి గురువులు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల చదువుల్లో గురువులతో పాటు తల్లిదండ్రులది కీలకపాత్రన్నారు. తల్లిదండ్రుల సహకారంతోనే గురువులు తమ శిష్యులకు నాణ్యమైన విద్యాబోధనను అందించగలరన్నారు. నాటి విద్యార్థులు సుమారు రెండు దశాబ్దాల తర్వాత తాము చదువుకున్న ప్రదేశంలో ఒకే వేదికపై చేరుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవటం అభినందనీయమన్నారు. అనంతరం పూర్వవిద్యార్థులు తమ గురువులను సన్మానించారు. ఈకార్యక్రమంలో రామయ్య ఝాన్సీ, భారతిఝాన్సీ, బ్రహ్మారెడ్డి, విజయ కుమార్, శ్రీలత, ఉమ, విజయకుమారి, పద్మావతి, వీరభద్రం, మురళి, ప్రసాద్, రాజు, నూర్జహాన్, సంపత్, సత్యం, స్వాతి, హేమ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల గ్రామాలలో భూమి పండుగ.

**౨ మూడు నుండి ఐదు రోజుల పాటు నిర్వహణ.**

**కారేపల్లి, జూన్ 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పలు ఆదివాసి గ్రామాలలో ఆదివారం భూమి పండుగ నిర్వహించారు. అందులో భాగంగా గేటు రేలకాయలపల్లిలో ఆదివాసులు నిర్వహించే తొలి పండుగ భూమి పండగ వారి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిసింది .ఈ పండుగను ప్రతి ఏడాది జూన్ మొదటి వారంలో నిర్వహిస్తారు .మూడు నుంచి ఐదు రోజుల పాటు ఈ పండగ సాగుతుంది. పండగ తంతులో భాగంగా ముందుగా మహిళలు గద్దెల వద్ద వారి కులదేవతలకు బిందెలతో నీళ్లు పోస్తారు. ఈ సమయంలో భూమి పండగను ఉదాహరిస్తూ రేల పాటలు ఆలపిస్తారు . అదేవిధంగా ఈ సంవత్సరం అంతా వర్షాలు విస్తారంగా కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు పశుపక్షాదులు క్షేమంగా ఉండాలని తమ కులదేవతలను ప్రార్థిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఏపీలో విలీనమైన చింతూరు, వీరాపురం, కూనవరం ,ఎట్టపాక మండలాల్లోని ఆదివాసి గ్రామాల్లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు .కానీ ఈ ఏడాది ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గేటు రేలకాయలపల్లి గ్రామంలో ఆదివాసి గ్రామ పెద్దలు, నాయకులు, ఊరువారందరి సమక్షంలో మనస్ఫూర్తిగా ఈభూమి పండుగను సంతోషంగా జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువతి, యువకులు, చిన్నారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి జూన్ 9 ప్రజా జ్యోతి:** ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో కలెక్టర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసి కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వెస్ట్ హై స్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



## నేడే గిరిజన సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం ...

**౦-జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ నాయక్**

**ఖమ్మం శ్రీ టౌన్ జూన్ 9 ప్రజా జ్యోతి :** తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నేడు ఖమ్మం శ్రీ టౌన్ ప్రాంతం కార్మిక భవన్ లో జరుగుతుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ తెలిపారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు సంఘ నిర్మాణం తో పాటు గిరిజలకు విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాల కొరకు సమావేశంలో చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు, ఆహ్వానితులు అందరూ 10.06.2024 న ఉదయం 10 గంటలకల్లా హాజరుకావాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం ధర్మనాయక్, ఆర్ శ్రీ రాం నాయక్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, బానోతు బాలాజీ, భూక్యా వీరభద్రం పాల్గొంటారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు 25 మంది ఎంపిక

- జులై 6, 7 తారీఖుల్లో ఖమ్మంలో జరుగు చాంపియన్షిప్లో పాల్గొన్ననున్న లిఫ్టర్లు
- అభినందనలు తెలిపిన క్లాసిక్ జిమ్ ప్రొప్రైటర్ సిహెచ్ నగీనా చౌదరి, రాపర్తి రాజా, గౌస్ పాషా, సిహెచ్ మనోజ్ కుమార్




**ఖమ్మం కల్చరల్ జూన్ 9 ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో ఈ నెల రెండో తారీఖున జరిగిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మహిళా , పురుషుల పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన 25 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రటరీ సిహెచ్ మనోజ్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పురుషుల విభాగంలో 59 కేజీల పవర్ లిఫ్టింగ్ లో జి.సతీష్( క్లాసిక్ జిమ్), 66 కేజీల భాగంలో బి. సాయికిరణ్( క్లాసిక్ జిమ్), 74 కేజీల విభాగంలో కే. గోపీచంద్ (క్లాసిక్ జిమ్), 83 కేజీల విభాగంలో ఎం పవన్( క్లాసిక్ జిమ్) , జయ ప్రదీప్( ఖమ్మం), 93 కేజీల విభాగంలో వై. స్వర్ణకుమార్, పి సిద్ధార్థ( క్లాసిక్ జిమ్), 105 కేజీల విభాగంలో బి. సిరాజ్( క్లాసిక్ జిమ్), 120 కేజీల విభాగంలో బి .కార్తీక్ , బి .ప్రమోద్ (క్లాసిక్ జిమ్), 120 కేజీల విభాగంలో సిహెచ్ రేవంత్ (క్లాసిక్ జిమ్), మహిళా విభాగంలో 47 కేజీల కే .నేహా (క్లాసిక్ జిమ్), 52 కేజీల విభాగంలో ఎండి రెహమతున్నీసా బేగం (క్లాసిక్ జిమ్ ),57 కేజీల విభాగంలో వి .దివ్య ( క్లాసిక్ జిమ్ ), 63 కేజీల విభాగంలో ప్రవంతి( స్టే ఫిట్ జిమ్) కే. షైనీ, సమిత (క్లాసిక్ జిమ్), 69 కేజీల విభాగంలో సిహెచ్ నగీన( క్లాసిక్ జిమ్) శరీర ఆయేషా( నరేన్ జిమ్), 72 కేజీల విభాగంలో ఏ .శాలిని, బి .యమునా (క్లాసిక్ జిమ్), 24 కేజీల విభాగంలో వీ. కీర్తన, టి .నిషా( క్లాసిక్ జిమ్), 84 ప్లస్ విభాగంలో ఈ .రోజా (క్లాసిక్ జిమ్ ) అర్హత పొందారు. వీరు జూలై 6 ,7 తారీకులలో ఖమ్మంలో జరగనున్న సీనియర్ స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలకు సపోర్ట్ చేసిన క్లాసిక్ జిమ్ ప్రొప్రైటర్ సిహెచ్ నగీన చౌదరి ,వ్యాపారవేత్త రాపర్తి రాజా ,ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గౌస్ పాషా రాష్ట్రస్థాయికి ఎంపికైన లిఫ్టర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కుట్టు మిషన్లు పంపిణీ?



**ఖమ్మం కల్చరల్ జూన్ 9 ప్రజాజ్యోతి.:** 35 డివిజన్ కార్పొరేటర్ శ్రీ వెల్లంపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో మోతీ నగర్ లో మహిళల ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీ నున్న నాగేశ్వరావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుట్టుమిషన్ల దాత సాయి గణేష్ ట్రేడర్స్ ప్రొప్రైటర్ కేశ నరసింహారావు, జన శిక్షణ సంస్థ డైరెక్టర్ రాధాకృష్ణ ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాస్ రావు, సిపిఎం శ్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య,సానిక డివిజన్ నాయకులు సిద్దెల రాజు, తమ్మినేని రంగారావు, ఎస్కే అమీనా,వెల్లంపల్లి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా , గోవింద నామాలు భజన కార్యక్రమం



**ఖమ్మం కల్చరల్ జూన్ 9 ప్రజా జ్యోతి:** విశ్వహిందూ పరిషత్ ఖమ్మం శాఖ అయోధ్య రాముని కృపతో ఒక సంకల్పం తీసుకుంది . మొన్న హనుమజ్జయంతి నుంచి వచ్చే సంవత్సరం హనుమాన్ జయంతి వరకు ఒక సంవత్సర కాలంలో మన జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో హనుమాన్ చాలీసా, గోవింద నామాల పారాయణం జరగాలని సంకల్పం పెట్టుకుంది. ఆ సంకల్ప సందర్భంగా మొట్ట మొదటిసారిగా ఈరోజు ఎన్ఎస్పి రామా లయమ్లో ఈ కార్యక్రమం ప్రారంభం చేసింది. ఎన్.ఎస్.పి రామాలయానికి దాదాపుగా 250 మంది భక్తుల తోటి హనుమాన్ చాలీసా గోవింద నామాల పారాయణం దిగ్విజయంగా జరిగింది . ఈ సంకల్పం గురించి ప్రతి ఇంటిలో ఇదేవిధంగా చాలీసా గోవింద నామాల పారాయణం జరుపుటకు అందరికీ అర్థమయ్యేటట్టుగా చెప్పడం జరిగింది. చాలామంది భక్తులు చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమం బాగుందని, ప్రతి ఇంటిలో జరుపుటకు ముందుకు వచ్చారు హిందూ బంధువులందరికీ మా విన్నపం ఏమనగా ప్రతి ఇంటిలో ఈ పారాయణం జరగాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా, మండల సభ్యులు, తిరుమల తిరుపతి సేవా బృందాలు , భక్త బృందాలు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష నిర్వహణ ఫలితాలపై విచారణ జరిపించాలి



**బోనకల్,జూన్ 09,ప్రజా జ్యోతి:** వైద్య విద్యలో ప్రవేశం పొందటం బై పి సి చదివిన ప్రతి విద్యార్థి కల అని అటువంటి కలను సాధించటం కోసం విద్యార్థి సంవత్సరం తరబడి లక్షలు వెచ్చించి కోచింగ్ లు తీసుకొని పరిక్షకు సిద్దమౌతారని పరీక్షలో లీకేజి జరిగితే విద్యార్థుల ఆత్మస్థయిర్యం దెబ్బతింటుందని యంగల అమరయ్య అన్నారు,ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి దేశావ్యాప్తముగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష నిర్వహణ ఫలితాలపై నీలినీడలు కమ్ముకొన్నాయని పరీక్ష నిర్వహించిన తీరుపై పలు అనుమాలున్నాయని తక్షణమే కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని విద్యావేత్త దళిత మేధావుల ఫోరం కౌన్సిల్ బాధ్యులు యంగల అమరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు , నీట్ పరీక్ష వల్ల దక్షిణాది రాష్ట్రాల పిల్లలకు అన్యాయం జరుగుతుందని పర్సెంటేజ్ ను కలిపి ర్యాంకును ఇవ్వటం ఒకరకంగా కార్పొరేట్ విద్యను ప్రోత్సహించిటమేనని తద్వారా ప్రభుత్వ విద్యారంగం పై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ప్రభుత్వ కాలేజీలలో చదివిన పేద విద్యార్థులు నష్టపోతారని,పరీక్ష నిర్వహణను ఆయా రాష్ట్రాలకు వదిలివెయ్యాలని అయన కోరారు,లోప భూయిష్టమైన నిర్వహణ వలన రాష్ట్ర విద్యార్థులు నష్ట పోతారని అన్నారు మే 5న దేశావ్యాప్తముగా సుమారు 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను వ్రాయగా జూన్ 4 తారీఖున ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఒకే సెంటర్ నుంచి ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు,దక్షిణాది రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ, ఆయా రాష్ట్రాల సిలబస్ కు అనుగుణముగా పరీక్ష నిర్వహించడం వలన ఎక్కువ మంది విద్యార్థులు ర్యాంకులు సాధిస్తారని ఆదిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.

# నిండా ముంచేస్తున్న.. 'చిట్' వ్యాపారులు



కాగజ్‌నగర్ టౌన్, జూన్ 9: చిట్టీలో చేరి నాలుగు డబ్బులు వేసి పొదుపు చేసుకుందామంటే ఇప్పుడు అసలు డబ్బులకే ఎసరు వచ్చే పరిస్థితి ఏర్పడింది. కాగజ్‌నగర్ పట్టణంలో కొంతమంది.. లైసెన్సులు లేని చిట్టీవ్యాపారుల వద్ద చిట్టీలు వేసి మోసోతున్నారు. చిట్టీ నిర్వాహకుడు చేతులెత్తేస్తే ఏమి చేయాలో తెలియక సభ్యులంతా భయాందోళన చెందున్నారు. వార్డుల్లో ఉన్న పలుకుబడి, కొన్ని సంవత్సరాలుగా చిట్టీలు నడుపుతున్నారన్న నమ్మకం కొద్ది వార్డులోని సభ్యులంతా చిట్టీలో చేరుతున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికీ చిట్టీలు ఎత్తుకున్న వారికి సకాలంలో డబ్బులు చెల్లించక పోవటంతో తలకు మించిన భారమవుతుండటంతో లైసెన్సులు లేని చిట్టీ వ్యాపారులు ఏకంగా కోర్టు నుంచి ఐపీ తెచ్చుకుంటున్నారు. సభ్యులందరికి కోర్టు నుంచి నోటీసులు జారీ అవుతున్నాయి. అందరి పేర్లు బయట పడుతుండటంతో చేసేదీ ఏమీ లేక అంతా హైరానపడుతున్నారు. పట్టణంలో ఇప్పటికే నలుగురు వ్యక్తులు ఐపీ(దివాళా పిటీషన్)లు సమర్పించారు. ఇక అలాగే మరికొంత మంది కూడా ఇదే బాటలు పడుతున్నట్టు తెలియటంతో తమ డబ్బులు తమకు చెల్లించాలని సంబంధితవ్యక్తులపై రుణదాతలు ఒత్తిడి తెస్తు న్నారు.

**పోలీసుల సోదాలతో కదిలిన డొంక..**

రాష్ట్ర వ్యాప్తంగా మార్చిలో పోలీసులు లైసెన్సులు లేని చిట్టీ వ్యాపారులపై ఏకకాలంలో దాడులు నిర్వహించటంతో ఈ దందా ఇప్పుడు వెలుగు చూసింది. ఒక్కొక్కరి వద్ద లక్షల్లో డబ్బులు చెలామణి అవుతున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. చిట్టీలు వేసిన వారు భయాందోళనకు గురికావటంతో చిట్టీల వ్యాపారులు అంతా సర్దిచెప్పే ప్రయత్నాలు చేశారు. అయితే ఇదే అదనుగా కొందరు లైసెన్సులు లేని చిట్టీ వ్యాపారులు కోర్టును ఆశ్రయించి ఐపీలు తెచ్చుకున్నారు. దీంతో సభ్యులందరికీ నోటీసులు వచ్చాయి. చేసేదీ ఏమీ లేక అంతా లోలోనా ఆందోళన పడుతున్నారు. బయటికి చెప్పుకుంటే పరువు పోతుంది.., కోర్టులు, కేసులు ఎందుకని కొంతమంది వదిలేస్తున్నారు. మరికొందరు మాత్రం తమ డబ్బులు తమకు వచ్చేట్టు చూడాలని ప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణంలో పేరొందిన వ్యాపారి ఏకంగా రూ.4కోట్ల మేర చిటీలు నడిపి చేతులెత్తేశాడు. ఈ సంఘటన జరిగిన పక్షం రోజుల్లోనే మరోవ్యాపారి ఇదే బాటలోకి వెళ్లటం పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. ఆరు సంవత్సరాల క్రితం కూడా కాగజ్‌నగర్ బాలాజీనగర్‌కు చెందిన ఓ మహిళ చిట్టీల పేరిట కోట్లు వసూలు చేసింది. అలాగే ఇదే బాలాజీనగర్‌కు మరో మహిళ కోట్ల రూపాయల చిట్టీలు వేసి అందరినీ బురిడీ కొట్టించి ఐపీ పెట్టి హైదరాబాద్‌కు టికానా మార్చింది.

కాగజ్‌నగర్ పట్టణంలో ఆర్థిక నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కాగజ్‌నగర్ పట్టణంలో టీకొట్టు వ్యాపారం చేసే రాజస్థాన్‌కు చెందిన ఓ యువకుడు అందరినీ కొన్ని ఏళ్లుగా మచ్చిక చేసుకొని నమ్మించి ఏకంగా లక్షల్లో డబ్బులు వసూలు చేసి ఇక్కడి నుంచి రాత్రికి రాత్రే ఉడాయించాడు. దీంతో అప్పులిచ్చిన వారంతా తాము మోసపోయామని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే తమ పరువు ఎక్కడ పోతుందోనని అంతా గుట్టుగానే ఉన్నారు. అలాగే కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో ఐకేపీ రుణాల్లో గోల్‌మాల్ జరిగి కోట్ల రూపాయిల స్కాం జరిగినట్టు తేలింది. సదరు మహిళ సంఘం సభ్యురాలు కోర్టును ఆశ్రయించి ఐపీ తెచ్చి చేతులెత్తేసింది. వీరితోపాటు పలువురు వ్యాపారులు కూడా చేసిన అప్పులు తీర్చలేక కూడా కోర్టును ఆశ్రయించి ఐపీ తెచ్చుకోవటం చర్చనీయాంశమైంది. కాగజ్‌నగర్ మార్కెట్‌లో ఓ సీఎస్పీ సెంటర్ నడిపే వ్యక్తి కోట్ల రూపాయల అప్పులు చేసి ఇబ్బందులకు గురికావటంతో తిరిగి చెల్లించలేక ఆత్మహత్యే శరణ్యం అంటూ వీడియో తీసుకొని సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో పోలీసులు ఆ వ్యక్తిని కాపాడిన విషయం కూడా ఇటీవల వెలుగు చూసింది.

# ఆరె కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తా

**జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

**దహెగాం, జూన్ 9:** ఆరె కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తా నని జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణా రావు అన్నారు. ఆదివారం మండ లంలోని చిన్నరాస్పెల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆరె సంఘం నాయకులతో కలిసి ఆవి ష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందు వుల ఆరాధ్యదైవం శివాజీ అని కొనియాడారు. ఆరెకులస్తుల సమస్యలను సీఎం దృష్టికి తీసు కెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. అంతకుముందు శివాజీ జెండాను ఆవష్కరించారు అనంతరం ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీలు నానయ్య, సులోచన, ఆరెసంక్షేమసంఘం నాయకులు సత్యనారా యణ, వానుపటేల్, వెంకన్న, రాందాస్, దామోదర్, లచ్చన్న పాల్గొన్నారు.

# కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్.

**జూన్ 9 కమలాపూర్.( ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూడైటి బిక్షపతి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆగ్రహానికి కాలిపోయి బూడిద అయిపోయినటువంటి బి ఆర్ ఎస్ పార్టీలో కొనసాగుతున్న పాడి కౌశిక్ రెడ్డి బూడిద రవాణాపై అర్థంలేని అసత్యపు ఆరోపణలు చేయటం సిగ్గుచేటు అని 38 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ అంచలంచెలుగా ఎదిగి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిబద్ధతతో నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న పొన్నం ప్రభాకర్ గౌడ్ పైన అసత్యపు ఆరోపణలు చేసే అధికారం పాడి కౌశిక్ రెడ్డికి కాదు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూడా లేదని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో పాడి కౌశిక్ రెడ్డి ఈ ఎన్నికల్లో నన్ను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని ప్రజల్ని ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన కౌశిక్ రెడ్డి మొన్నటి పార్లమెంట్ ఎన్నికలలో నియోజకవర్గంలో మూడవ స్థానానికి తన పార్టీ పడిపోయిన విషయాన్ని ప్రజల దృష్టిలో పడకుండా మంత్రి పై విమర్శలు చేస్తున్నాడు. 2018లో కౌశిక్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకుంటే ఎప్పుడో కనుమరుగైపోయేవాడని కాంగ్రెస్ పార్టీ బిక్షతోని రాజకీయంగా ఎదిగిన కౌశిక్ రెడ్డి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీపై నిజాయితీకి నిలువుటమైన పొన్నం ప్రభాకర్ గౌడ్ పై విమర్శలు చేస్తే సహించేది లేదంటూ హెచ్చరించారు. ఇకపై ఇదే విధానాన్ని కొనసాగిస్తే కౌశిక్ రెడ్డినీ నియోజకవర్గంలో కూడా తిరుగనివ్వమని అన్నారు. నిత్యం పబ్లిసిటీ కోసం వార్తల్లో కనబడాలంటే ప్రజలకు మంచి చేసే కార్యక్రమాన్ని చేపట్టాలి తప్ప ప్రజల కోసం పనిచేస్తున్న ఒక గొప్ప నాయకుడు కించపరిస్తే ఎప్పుడు గొప్పవాడు కాలేడని అన్నారు. తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీ దాదాపు కనుమరుగై పోయిందని తెలంగాణ భవన్ కు తాళం పడుతున్న తరుణంలో ఇలాంటి విమర్శలు చేస్తున్న కౌశిక్ రెడ్డి రేపు ఏ పార్టీ ప్లాట్ ఫామ్ మీద నిలబడి మాట్లాడుతాడు ఆలోచించుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తౌటమ్ రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, దేశిని ఐలయ్య గౌడ్ ,నాంపల్లి ప్రభాకర్, జనగాని శివకృష్ణ గౌడ్ ,పెరుమండ్ల పరిషరాములు గౌడ్ ,నల్లని సురేష్, తాటిపాముల రాములు ,గట్టు శ్రీధర్, మౌటం రమేష్ ,ఆడేపు శ్రీకాంత్, మొగిలిచర్ల శ్రీనివాస్, పాక చంద్రమౌళి, భాష బోయిన రమేష్, కుమ్మరి ప్రశాంత్, వెంగళ శివానందం, కంకిటి రామకృష్ణ, పుల్ల వెంకటేష్, జక్కుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

